
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


సోమవారం 10 ఫిబ్రవరి 2025


# ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరు

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి....






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎలక్టరోల్ నోడల్ అధికారిణి/డి ఆర్ ఓ పద్మజ రాణి ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు.జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళి ని అనుసరించి , సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కలెక్టరేట్ ఆడిటో రియం లో ఆదివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి డి ఆర్ ఓ పద్మజ రాణి కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే,


మిగతా 4లో


# కరెంట్ షాక్ తగిలి గేదె మృతి



నిజాంపేట్ సూర్యా మేజర్ న్యూస్ : కరెంట్ షాక్ తగిలి గేదె మృతి నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన పుట్టి సాయిలు కు చెందిన బర్రె రోజు లాగానే గ్రామ పరిధిలోనీ తన పొలం వద్దా గడ్డిమస్తుండగా ఆదివారం ఎల్టిలైన్ తగిలి మ-రణించింది దీంతో కుటుంబ సభ్యులు భయందోళనకు గురయ్యారు దీంతో గ్రామస్తులు విషయం తెలుసుకొని వెటర్నరీ డాక్టర్ గీత మరియు లైన్ మెన్ కిషన్ కు సమాచారం ఇచ్చారు వారు వచ్చి పరిశీలించారు మాపై ఉన్నతాధికారులతో మాట్లాడుతామని యజమాని కి చెప్పారు దీంతో కుటుంబ సభ్యులు మాకు తగిన న్యాయం జరగాలని వారికి కోరుతూ సుమారు బర్రె విలువ 94,500 ఉంటుందని అంచనా వేశారు దీంట్లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

## చదువుతో విజ్ఞానం మాత్రమే కాదు విజయాలు సాధించవచ్చు




మిగతా 4లో





# చిన్న కిష్టాపూర్ దళిత కుటుంబాలకు డప్పుల పంపిణీ



## : బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : అణగారిన వర్గాలకు అండగా ఉంటానని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చన్నగారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రం చిన్న కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీకాంత్ రెడ్డి సొంత నిధులులో 53దళిత కుటుంబాలకు డప్పులు పంపిణి చేశారు. చిన్న కిష్టాపూర్ గ్రామ ఎమ్మార్పిస్,అంబేద్కర్ సంఘ ప్రతినిధులు జగదేవపూర్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ భగవాన్, మాజీ సర్పంచ్ కర్రోళ్ల కనకయ్య ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎర్రోళ్ల యాదయ్య,దుర్గారెడ్డి, ఎమ్మార్పిస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమి కర్ణాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రోళ్ల ప్రవీణ్, లింగాల అరుణ్, పాపిగారి హరిబాబు, పంగ చంద్రయ్య, ఎర్రోళ్ల బాల నర్సయ్య, రిటైర్డ్ టీచర్ కర్రోళ్ల బాల మల్లయ్య, పంగ కనకరాజు, సోమి వంశీ, పంగ సాయి బాబు, ఎర్రోళ్ల సూరి, ఎర్రోళ్ల కర్ణాకర్, సోమి స్వామీ, సోమి సాయిలు, కర్రోళ్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ బస్సు యాత్ర విజయవంతం చేయాలి

రామాయంపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర కో కన్వీనర్ వడ్ల తిరుపతి విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర కో కన్వీనర్ వడ్ల తిరుపతి,మెదక్ జిల్లా కన్వీనర్ సంగు దుర్గేష్ జిల్లా కోశాధికారి దేవరాజు గారు పిలుపునిచ్చారు. ఈ యొక్క బస్సుయాత్ర ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని %ుూాజ జీూజ% రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు గారు మరియు కన్వీనర్ వజీర్ గార్ల ఆధ్వర్యంలో మన మెదక్ ఉమ్మడి జిల్లాలో11.02.2025నాడు ఈ యొక్క బస్సు యాత్రను విజయవంతం చేయాలని విద్యుత్ ఆర్టిజన్స్ అందరినీ కోరడం జరిగింది. మరియు ఇదివరకు దఫా దఫాలుగా ఎన్నో ఉద్యమాలు చేసినాము అయినా రాష్ట్ర ప్రభుత్వం యజమాన్యం స్పందించడం లేదు కాబట్టి ఈ యొక్క బస్సు యాత్రను చేపట్టినాము.. మా యొక్క ప్రధానమైన డిమాండు ఒకే సంస్థలో ఒకే రూల్స్ అమలు చేయాలని. ఆర్టిజన్ అందర్నీ కన్వర్షన్ చేయాలని ప్రధానమైన డిమాండ్ ను వెంటనే అమలు చేయాలని మా రాష్ట్ర నాయకులు ఈ యొక్క బస్సు యాత్రను చేపట్టడం జరిగింది. మెదక్ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్వర్షన్ సాధించే దిశగా ఈ యొక్క సభను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## మృతుని కుటుంబానికి లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు : తాజా మాజీ కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 4వ వార్డు కు చెందిన నర్సి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, 3వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాకని బిక్షపతి, 4వ వార్డు అధ్యక్షులు ఎక్కల దేవి కనకరాజు యాదవ్, 3వ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# బూటకపు హామీలతో ప్రజలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## : రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు , కర్చల్ దాడువై పవన్ కుమార్.

రాయికోడ్ మేజర్ న్యూస్ : రాయికోడ్, దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నారు. కులగణనలో వివరాలు తీసుకున్నారు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నారు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీనే అని ప్రజలకు అర్థమైంది. ప్రజా పాలన, గ్రామసభల దరఖాస్తులకు విలువ లేదా. బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగలేదా. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తున్నారు. జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టి ఉంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో కాంగ్రెస్ పాలనా చేసిందేముంది. దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు



అందజేయండి. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవండి అని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ తెలియజేస్తున్నారు.

# అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్

## – 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం

గజ్వేల్ మేజర్ న్యూస్: అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్ కుమార్ 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించినారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షుని పదవి కోసం ఇద్దరు పోటీ చేయగా ఈ పోటీలో నరేష్ కుమార్ గెలుపొందడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద నమ్మకం తోటి నన్ను గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం శాయశక్తుల నిరంతరం పోరాటం చేస్తానని గ్రామ ప్రజలకు అన్ని విధాల ముందుంటూ కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి రాములు, వార్డ్ మెంబర్ రాజు, వార్డ్ మెంబర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు



శ్రీకాంత్, కరుణాకర్, బాబు, రాజు, ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాజు, మాజీ అధ్యక్షుడు దుర్గయ్య, తాజా మాజీ అధ్యక్షుడు కరుణాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మార్కుక్ మేజర్ న్యూస్ :మండలం లోని దామరకుంట గ్రామనికి చెందిన బచన నర్సయ్య అనారోగ్యంతో మరణించడం జరిగి న. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం తాజా మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఆదివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్,తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య,పత్తి బాబు ఉపసర్పంచ్,ఆంజనేయులు,లింగ యాదగిరి,లక్ష్మణ్,జె. రాజు, జె. మల్లేష్,టి. సత్తయ్య లతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## శీ చౌడేశ్వర మందిర 26 వఓార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని హట్కరి పేటలో నెలకొనియున్న శ్రీ చౌడేశ్వర మందిరంలో 26 వ వార్షికోస్తవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని శాకాంబరి మాతగా దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి మాతను దర్శించుకొని తదుపరి అన్నదాన కార్యక్రమంలో పులిమామిడి రాజు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింత అరుణ, మమత, రాణి, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, నాని, ప్రవీణ్, శివ, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాజా బహుదూర్ వెంకటరమణారెడ్డి విగ్రహానికి భూమిపూజ



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని సింగరయ్య ఫంక్షన్ హాల్ సమీపంలో మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాజా బహుదూర్ వెంకటరమణారెడ్డి విగ్రహానికి భూమిపూజ చేశారు. విగ్రహాన్ని నెలకొల్పేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు శ్రీరాజా బహుదూర్ వెంకటరమణారెడ్డి పోరాట స్పూర్తిని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి,రెడ్డి సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నరేందర్రెడ్డి,గవ్వ వంశీధర్రెడ్డి,తడకల రాజిరెడ్డి,మ్యాకల చంద్రశేఖర్రెడ్డి,వట్టిపల్లి రవీందర్ రెడ్డి,రెడ్డి బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి ఎంపీపీ ఎస్సీలకు అవకాశం కల్పించాలి

**- 20 సంవత్సరాల నుండి జెడ్పిటిసి అవకాశం ఎస్సీలకు రాలేదు - 20 సంవత్సరాల నుండి ఎంపీపీ అవకాశం దక్కలేదు**

**- మండలం ఏర్పాటయ్యాక ఎస్సీ మహిళకు దక్కని అవకాశం**

కొండాపూర్ మేజర్ న్యూస్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్లు ఏ విధంగా వస్తాయో అని ప్రధాన పార్టీల నాయకుల లో ఉత్కంఠ నెలకొంది జెడ్ పి టి సి ఎంపీపీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కానీ గ్రామాలలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన పార్టీలకు చెందిన ఎస్సీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 1994- 95 లో ఎస్సీ జనరల్ జెడ్పిటిసి అవకాశం వచ్చింది మళ్లీ ఇప్పటివరకు జెడ్పిటిసి అవకాశం రాలేదు 2001లో ఎంపీపీ ఎస్సీ జనరల్ అవకాశం రాగా ఇప్పటివరకు మళ్లీ అవకాశం రాలేదని కొండాపూర్ మండలం ఏర్పడ్డాక ఇప్పటివరకు ఎస్సీ మహిళకు జడ్పిటిసి గాని ఎంపీపీ కానీ అవకాశం దక్కలేదని ఈసారి కచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అధికారులు ఎలాంటి వత్తిడీలకు తలగకుండా న్యాయబద్ధంగా ఎస్సీలకు అవకాశం కల్పించాలని మండలంలోని అన్ని ప్రధాన పార్టీల ఎస్సీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# శిథలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ అడుగుభాగం

**- పెచ్చులుగా ఊడిపోవడం,ఐరన్ రాడ్లు బయటకు రావడం - అధికార యంత్రాంగం కన్నత్తైన చూడని వైనం**

**- ఎప్పుడు ఏ ప్రమాదం ఉంచుకొస్తుందో గ్రామస్తులు ఆందోళన**





కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రజల త్రాగునీరు అవసరాల కోసం గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే చెరుకు ముత్యం రెడ్డి 1995 సం.లో సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల పరిధిలోని రామునిపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించారు. 30 సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు త్రాగునీరు అవసరాలు తీరుస్తూ, ఇప్పుడు మాత్రం వాటర్ ట్యాంక్ యొక్క అడుగు భాగంలో పెచ్చులుగా ఊడిపోవడం మరియు ఐరన్ రాడ్లు బయటకు కనబడుతున్నాయి. వాటర్ ట్యాంక్ పరిశుభ్రం చేస్తున్నారా లేదా అని ఒక్కనాడైనా బొబ్బాయిపల్లి గ్రామ సెక్రెటరీ కన్నత్తైన చూడని వైనం,రామునిపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.ఏదైనా జరగరానిది జరిగి, ప్రాణ నష్టం జరిగితేనే అధికార యంత్రాంగం స్పందిస్తారా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే వాటర్ ట్యాంకు యొక్క మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరుపల్లిలో కలిసిన 2010- 2011 విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఆలోచనలో ఉపాధ్యాయులు చెప్పిన విద్యను అనుక్షణం జ్ఞాపకం ఉంచుకుంటూ 15 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులతో కలిసి అలనాడు జ్ఞాపకాల అన్నింటిని నెమరు వేసుకుంటూ వారి జీవితాల్లో 10వ తరగతి వరకు చదువుకున్న ప్రతీ ఘడియ మధురమైనవని, విద్యార్థులు యొక్క అభిప్రాయాలను ఉపాధ్యాయుల సమక్షంలో తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయులు శ్రీనివాస్ జనార్ధన చారి సత్యనారాయణ రెడ్డి చంద్రభాను తిరుపతిరెడ్డి మల్లయ్య వీరేశం సుభాష్ చంద్ర జ్యోతి వీరమని ఉపాధ్యాయులను హృదయపూర్వక అభిమానాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు సుధాకర్ కరుణాకర్ భార్గవి మౌనిక సాహిత్య నవీన్ కనకవ్వ నరేష్ బాలకృష్ణ స్వాతి సౌందర్య భవాని కవిత నవనీత శ్రీనివాస్ మహేష్ రాజు పరశురాములు వెంకటేష్ తదితర విద్యార్థులు దాదాపుగా వందమంది హాజరై ఉపాధ్యాయులతో వారికున్న అనుబంధాలను వారి యొక్క మధురమైన జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**: రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు, కర్చల్ దాడువై పవన్ కుమార్**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పవన్ కుమార్ మాట్లాడుతూ. గ్రామల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా కూడా గ్రామల అభివృద్ధి కుంటపడిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోని గ్రామ పంచాయతీలను పరుగులు పెట్టించే దిశగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకే సాధ్యం అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి బాటలో నడిపించిన మాజీ సీఎం. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నిరంతరం పరితపించారు అని పవన్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిరోజు వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో కొనసాగించినా మాజీ సీఎం. కెసిఆర్ గారి కృషి ఎనలేనిది అని యువనాయకుడు పవన్ కుమార్ అన్నారు. 14 నెలలు కావస్తున్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామలు పడకేసిన పాలనాల సాగుతుంది అని తెలియజేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే ఏమి ప్రయోజనం ఉండాది అని అన్నారు. మాజీ సీఎం. కెసిఆర్ గారి చేసిన అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు చేయడం లేదని, గ్రామ ప్రజలకు వివరంగా పూసగుచ్చినట్లు అర్థమాయే విధంగా వివరంగా చెప్పాలి అని పవన్ కుమార్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులని ఆశీర్వదించి గెలుపించాలని. రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ కోరారు.

# శివ పంచముఖి ఆలయంలో

## మహా పడి పూజ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ద్వాదశ జ్యోతరిలింగ శివ మహా పడి పూజ కార్యక్రమం సదాశివపేట పట్టణంలోని 4వ వార్డులో గల శివ పంచముఖి హనుమాన్ మందిరములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం నాడు ఉదయం రుద్రఅభిషేకం, నమ్మకం చామకం మరియు లింగాష్టకం జరగడం జరిగింది. మధ్యాహ్నం 12 జ్యోతరిలింగ ద్వియా జ్యోతి వెలిగిచడం జరిగింది. అనంతరం శివ స్వాములకు మరియు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు వందల మంది శివ స్వాములు మరియు భక్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు హనుమాన్, సురేష్, యాదగిరి, సతీష్ కుమార్, శేఖర్, సంగమేష్, శ్రీకాంత్, అనిల్, గంగాధర్, నవీన్, హరీష్, నాగరాజ్ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాలొగొన్ని ఈ మహా పడి పూజ కార్యక్రమాని విజయవంతం చేయడం జరిగింది.

# అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్'లోని మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడవ రోజు ఆదివారం మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు, ధర్మకర్తలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వి.మాధవ్ రెడ్డి, వి.హనుమంత్ రెడ్డి, వి.రాజేందర్ రెడ్డి, వి.యాది రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి, వి.విష్ణువర్ధన్ రెడ్డి, వి.మధుసూదన్ రెడ్డి, వి.మాసంత్ రెడ్డి, వి.ప్రణీత్ మల్లారెడ్డి, స్థానిక నాయకులు సీతారాం రెడ్డి, సంపత్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఎన్.యాది రెడ్డి, తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం కేసు నమోదు



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: కూలి పనికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యం కావడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తెలిపారు. దుబ్బాక పట్టణానికి చెందిన కారంకంటి గంగ అనే 45 సంవత్సరాల మహిళ కూలి పని చేస్తూ కుమార్తెతో జీవనం కొనసాగిస్తుంది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం గంగ కూలి పనికి వెళుతున్నాననీ ఇంట్లో చెప్పి కనబడకుండా పోయింది. ఆమెకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుపక్కల గాలించిన ప్రయోజనం లేకపోయింది. దీంతో ఆమె కుమార్తె వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

# ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి

శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్




లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు కృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి ఈ డి, ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారి బాలరాజు, జిల్లాలోని సంగారెడ్డి జహీరాబాద్ నారాయణఖేడ్ ఆందోల్ రెవెన్యూ డివిజన్ ల పరిధిలోని ఆయా మండలాల సంబంధిత అధికారులు , పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

## చదువుతో విజ్ఞానం మాత్రమే కాదు విజయాలు సాధించవచ్చు

- జీవితం అనే పయనంలో చదువే ఒక మార్గదర్శి.
- చదువుకునే రోజుల్లో చదువు విలువ తెలీదు.

: మండల విద్యాధికారి పిపి రాథోడ్






రామచంద్రాపురం మేజన్ న్యూస్: చదువుతో విజ్ఞానం మాత్రమే కాదు విజయాలు సాధించవచ్చు. జీవితం అనే పయనంలో చదువే ఒక మార్గదర్శి. అని రామచంద్రాపురం మండల విద్యాధికారి పిపి రాథోడ్ అన్నారు. శనివారం నాడు బీహెచ్ఈఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో చదువు విలువ తెలీదు. తీరా చదువు విలువ తెలిసే సమయానికి చదివే అవసరం, అవకాశం రెండు ఉండవు. అని ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక దినోత్సవం లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఎదురుచూస్తున్న వార్షిక దినోత్సవ వేడుక "ఆర్జిన్ ఊర్జా" గుర్తుండిపోయే కార్యక్రమంగా మారింది, అని అన్నారు. ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ తక్కలపల్లి ప్రమోద్ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు సమగ్ర అభివృద్ధిని అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అవిశ్రాంత కృషిని ఆయన గుర్తించారు మరియు విద్యార్థులు జీవితంలోని ప్రతి రంగంలోనూ రాణించడానికి కృషి చేస్తూ ఉండాలని అని అన్నారు. ప్రఖ్యాత విద్యా సంస్థ బెనెస్సే అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దైసుకి నకాజిమా మాట్లాడుతూ, ఆర్జిన్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క వార్షికోత్సవ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రపంచ విద్యా ధోరణుల ప్రాముఖ్యత మరియు బోధనలో ఆవిష్కరణల ఆవశ్యకతపై అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిని అందించడంలో పాఠశాల నిబద్ధత పట్ల ఆయన ప్రశంసలు వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు, వారు తమ విద్యార్థులకు వారి విద్యా మరియు పాఠ్యేతర కార్యకలాపాలలో నిరంతరం మద్దతు ఇవ్వడానికి కృషి చేస్తారు. అదనంగా, విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో తల్లిదండ్రుల ప్రమేయం గుర్తించబడింది, ఎందుకంటే వారు కీలక పాత్ర పోషిస్తున్నారని. అన్నారు. చైర్మన్ తక్కలపల్లి ప్రమోద్ మాట్లాడుతూ ఆర్జిన్ స్కూల్ యువ మనస్సులను పెంపొందించడం కొనసాగిస్తున్నందున, అధిక-నాణ్యత గల విద్యను అందించడం మరియు విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులలో బలమైన సమాజ భావాన్ని పెంపొందించడం అనే దాని లక్ష్యానికి కట్టుబడి ఉంది. అని అందరి మద్దతుతో ముందుకు వెళ్తామని అన్నారు. విద్యార్థులు నృత్యం, సంగీతం, నాటకం, మార్షల్ ఆర్ట్స్, చెస్ వంటి వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించడంతో ఆనందం మరియు ఉత్సాహంతో నిండిపోయింది. ప్రేక్షకులను ఆకట్టుకుని, అలరించింది. వార్షిక దినోత్సవ వేడుకను



విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయులు మరియు ఇతర సహాయక బృందం మరియు విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2010 -11 పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి ఉపాద్యాయులను విద్యార్థులు సన్మానించారు. పదేళ్ల క్రితం విడిపోయిన విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. తమలో తామకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఒకరికొకరం అందరం కలిసి సహాయం చేసుకుంటామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటెశ్వర్ రావు, టీచర్లు సాయి రెడ్డి , పరమేశ్వర్, నాగచందర్, అప్పాజి తో పాటు పలువురు టీచర్లను సన్మానించారు.

# కౌడిపల్లి లో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు భాగంగా ఆదివారం శ్రీ గోకుల్ యాదవ్ సంగం సభ్యులు , ఒగ్గు పూజారులు శేఖర్ బృందం ఆధ్వర్యం లో ఆదివారం రోజున గంగ స్నానమునకు బయలుదేరుట కార్యక్రమం నిర్వహించారు. మూడవరోజు న సోమవారం దేవుని లగ్నం , అగ్నిగుండం తొక్కుట మరియు ధ్వజస్తంభం ఉక్కు గొలుసు తెంపుట బోనాలు తిరుగుట ఒగ్గు కళాకారుల ఒగ్గు కథ నాలుగవ రోజున మంగళవారం నాగవెల్లి బోనాలు అన్నసంతర్పణ ఐదవ రోజు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం బోనాలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. ఐదు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని శ్రీ గోకుల్ యాదవ్ సంగం సభ్యులు తెలిపారు.

# నల్లపోచమ్మ అమ్మవారినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోనిమానూర్ మండల్ బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి హారతి తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తదుపరి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, అడ్వకేట్ లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్ ను కాంగ్రెస్ ఖాతాలో వేస్తాం

**● ప్రజల్లో కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి ● త్వరలోనే గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**

**: డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఒకటవ, రెండవ వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. త్వరలోనే గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా గత పాలకుల తప్పిదాల ఫలితంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోగా, సరిచేసి అర్హులకు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తుండగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నట్లు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల అమలులో ముందుండగా, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం, నేతన్నల ఆర్థికాభివృద్ధి, మహిళాభ్యున్నతి, దళితుల సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం నుంచి కెసిఆర్ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటు లేకపోగా, ఇతర నేతలు పెత్తనం



చెలాయించినట్లు విమర్శించారు. దీంతో గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోగా, పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న నేతలకే అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రెండో వార్డు అధ్యక్షులుగా మల్లారెడ్డి, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా కప్ప మహేష్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు షహనా సమీర్, సుభాష్ చంద్రబోస్, రాంచంద్ర చారి, మాజీ సభ్యులు షరీఫ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రాజు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

**- ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనతో సమన్యాయం సాధ్యం - ఒక వైపు ఎస్సీ వర్గీకరణ..మరొక వైపు బీసీ కులగణన**
**- దశాబ్దాల డిమాండ్లను పరిష్కరిస్తూ చరిత్రలో నిలిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి : మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కాంటెస్ట్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ - షాద్ నగర్ - నందిగామ మండల కేంద్రంలో భారీ ర్యాలీ - సంబరాలతో నృత్యాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు - నీలం మధు ముదిరాజ్ - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

గజ్వేల్ మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, సంబరాలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మ-రోసారి రుజువైందన్నారు. బీసీలకు విద్యాపరంగా రాజకీయపరంగా అవకాశాలను పెంపొందించేందుకు నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. బీసీలు రాజకీయంగా ఎదగడాన్ని ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ బీసీ కుల గణన సర్వేపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కుటుంబం సర్వేలో వివరాలు ఎందుకు నమోదు చేయలేదో కారణం తెలంగాణ ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అందుకు తగినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. షాద్ నగర్ ఎమ్మెల్యే



వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీసీల దశాబ్దాల పోరాటంతో బీసీ కులగణన, మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయమన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్యామ్ సుందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,చంద్రపాల్ రెడ్డి,రాం రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మోహన్, హరినాథ్ రెడ్డి, కృష్ణా రెడ్డి,శేఖర్, శ్రీకాంత్ గౌడ్,యాదయ్య,రాములు, చెన్నయ్య,జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల**

**- 1987 - 1988 వ పదవ తరగతి బ్యాచ్**

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రమైన కౌడిపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 1988 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించుకున్నారు. 1987 - 88 వ బ్యాచ్ కి సంబంధించి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా సమావేశ వేదికపైకి ఆహ్వానించి, విద్యార్థులు పరిచయ%శీ% చేసుకున్నారు. గురువులైన ఎం. పుండరీకం గౌడ్, కాలేరు రాములు, కాజా యూసుఫ్ ఆలీ ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. సన్మానించడం తోటి విద్యార్థులు స్నేహితులు అప్పటి జ్ఞాపకాల గుర్తు వేసుకుంటూ, తోటి మిత్రుల కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసుకోవడం జరిగింది. అనంతరం కేక్ గురువుల చేత కట్ చేసి తోటి మిత్రులందరికీ కేకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1987-88వ బ్యాచ్ కి సంబంధించిన




విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఆటపాటలతో ఆనందంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సాయంత్రం వరకు గడిపారు. వెళ్ళే ముందు ఎంతో బాధతో వెళ్లిపోతు మళ్లీ ఎప్పుడు కలుస్తామోనని భావోద్వగానికి గురయ్యారు. దానికి ఒకరిని ఒకరు ఓదార్చుకుంటు మళ్లీ పాత జ్ఞాపకాలను తలచుకొంటూ, మళ్లీ తప్పకుండా కలుద్దామనీ వెళ్లిపోయారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెరువు తాండ గ్రామంలో గ్రామానికి చెందిన మలావత్ కళ్యాణ్, 9వేలు, మలావత్ బుజ్జి11,500,రామావత్ అంబి,లకు 14,500 సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా ఆదివారం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.సీఎం రిలీఫ్ అండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమావత్ రాజు,రామావత్ రాజ్య,మలావత్ దన్ రాజ్, మలవత్ రాజు,రామావత్ రతన్ సింగ్,మాలావత్ బాల్య కాట్రోత్ మోహన్,మాలావత్ లోక్య,రమావత్ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ మండలంలో గత 20 రోజులుగా పశువుల దొంగతనంలో దొంగల హల్చల్



మార్కుకు మేజర్ న్యూస్: మండలంలోని నరసన్నపేట గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మాధవ రాజిరెడ్డి కి చెందిన మూడు గేదలు బావి వద్ద ఏప్పటి లాగానే ప్రతిరోజు పశువులను దొడ్డిలో ఉంచేవా లు. ఎవరో గుర్తుతెలియని దొంగలు రాత్రి సమయంలో వచ్చి ఒక ఎద్దు ఒక బర్రె ఒక దూడ అలాగే పక్కన చేబర్తి గ్రామానికి చెందిన గ్యార శ్రీశైలం వారి బావి వద్ద నుండి ఆయన యొక్క రెండు ఎద్దులను కూడా అదే రాత్రి సమయంలో మొత్తం కలిసి ఐదు పశువులను ఒకే రోజు రాత్రి సమయంలో దొంగిలించడం జరిగింది. మేము ప్రొద్దున యధావిధిగా బావి దగ్గర వెళ్లి చూడగానే పశువులు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా చేబర్తి అంగడకిష్టపూర్ ఎల్లవల్లి గ్రామాలలో గత 20 రోజుల నుండి దొంగల బీభత్సం మూడు పువ్వులు ఆరు కాయలు లాగా జరుగుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చేసుకొని దొంగలను పట్టుకుని కట్టిన శిక్ష విధించి రైతులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటి చెప్పాలి



మద్దూరు/దూల్మిట్ట,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తాను చాటి చెప్పాలని బి ఆర్ ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని తోర్నాల బెక్కల్ గ్రామాలలో జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ శ్రేణులు కష్టపడి పనిచేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. ఈ సమావేశంలో చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మి సాగర్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఆకుల యాదగిరి, బి ఆర్ ఎస్ మండల నాయకులు తాళ్లపల్లి బిక్షపతి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూజీసీని కీలుబొమ్మలా ఆడిస్తున్న కేంద్రం

- ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన
- వర్సీటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు
- ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరిచేందుకు కీలు బొమ్మలా ఆడిస్తూ వర్సీటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు చేస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదమని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. హైదారాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన 'యూజిసి 2025 నిబంధనలు – విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి పై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, అతిధులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో అభివృద్ధి నినాదం పేరుతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కనబెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ (వీసీ)ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, నెట్ అవసరం లేకుండా మాస్టర్స్ డిగ్రీ ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీనెట్లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు వీసీల నియామకంపై గవర్నర్లతో విభేదిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ ఎన్ ఎ స్టాలిన్, సంఘమిత్ర జెనా, కే. శివారెడ్డి, కబీర్, హమీమ్ హంజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయ సారథి రెడ్డి, ఓయూ రిటైర్డ్ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటికాల రామకృష్ణ, బానోత్ రాఘురాం, గ్యార క్రాంతి, బరిగల వెంకటేష్, రాజు, రహమాన్, నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు చైతన్య, వంశీ వర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అన్వర్, పవన్, హరిష్, సంతోష్, శరత్, జనార్ధన్, అరుణ్, వివిధ రాష్ట్రాల, జిల్లాల నుంచి వచ్చిన ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను రీ సర్వే చేయించాలి

- బీసీ జనాభాను సంపూర్ణంగా లెక్కించలేదు
- బీసీలను అణిచివేసే కుట్రలు
- బహిరంగ లేఖ విడుదల
- సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణను రీ సర్వే చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ ఆదివారం నాడు ఉదయం ఎల్. బి. నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే రిపోర్ట్ లో లోపాలున్నా యన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని రాజు ఆరోపించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వేను మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ కుల సర్వే రిపోర్ట్ లో అనేక లోపాలు, తప్పిదాలు ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇంచార్జి కె వి గౌడ్ ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. నాలుగు పేజీల బహిరంగ లేఖ ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసినారు. ఇకనైనా సమాజం మేల్కోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన పిలువు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, కుల సర్వే రిపోర్టును బూత్ లెవెల్, వార్డులు, గ్రామాలు, టౌన్స్, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంటు నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అందరికీ అందుబాటులో, ఉంచాలని కోరారు. ఈ నిరసనకు బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మద్దతు గా హాజరయ్యారు. సోషల్ జస్టిస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కొండల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్న శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి యువజన విభాగం అధ్యక్షులు అనిల్ రజక, సంచారజాతుల సంగం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గోర శ్యామ్ సుందర్ గౌడ్, బీసీ నేతలు, మేడిగ శ్రీధర్, బోయపల్లి శ్రీరాములు గౌడ్, పుష్పగిరి, మారోజు రామాచారి, విశ్వనాథుల పుష్పగిరి, సల్వాచారి, నక్క మహేష్ యాదవ్, కాశంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని సాధించిన సీనియర్ సిటిజన్స్ మాస్టర్స్ గ్రూప్




సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వాహకులు పి.వి. శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుంచి సుమారు 3వేల మంది స్టూడెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ మాస్టర్స్ గ్రూప్ మాస్టర్స్ మెంబర్స్ అయిన సీనియర్ సిఫూ. డా. జి. అజీత్‌కూడ పాల్గొని మెడల్‌ను సాధించారు. అదేవిధంగా ఎస్. దుర్గా రావు, గోవిందరాజు, ఉషా, భాషాలుకూడ పాల్గొని మెడల్స్‌ను సాధించారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

### –బీఆర్ఎస్ నేత భాగ్యానంద్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి సహకారంతో కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యానంద్ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు బీఆర్ఎస్ మౌలాలి డివిజ న్ నాయకులతో కలిసి ఆయన నెహ్రూనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కాలనీలో ఒకటి, రెండు రోజులలోనే డ్రైనేజీ వర్క్స ప్రారంభమవు తాయని స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్, జోగు శ్రీనివాస్, గౌలీకర్ శైలేంధర్, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, నాగరాజు రాందాసు, నవాబ్, కాశీనాథ్ యాదవ్, మారుతీ ప్రసాద్, జానీ, స్వామి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శించిన 'నందికంటి'



మల్కాజిగిరి డివిజన్ సర్ధార్ పటేల్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ యాదవ్ సోదరుడు నరసింహ యాదవ్ మృతి చెందారు. సమాచారం తెలుసుకొన్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత, నందికంటి శ్రీధర్ ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతో పాటు సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశెట్టి రాములు, ఎండీ అలీ తదితరులు ఉన్నారు.

**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి-సబితా ఆంజనేయులుగౌడ్‌లను

# ఆత్మీయంగా సత్కరించిన శిల్పానగర్ అసోసియేషన్ ప్రతినిధులు...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీ ఈ.సి.ఐ.ఎల్.లోని శిల్పానగర్ కాలనీ అభివృద్ధికి ఎంతో కృషిచేసి,కాలనీవాసుల ఆదరణను చూరగొనడంలో ఎంతో సహకారం అందించిన వార్డు నెం. 6 మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డిగారు,వార్డు నెం.7 మాజీ కౌన్సిలర్ సబితా అండ్ ఆంజనేయులుగౌడ్ గారికి శిల్పానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లుగా అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు పదవి విరమణ గావించిన నేపథ్యంలో మాజీ కౌన్సిలర్లకు ఆదివారం ప్రత్యేకంగా శాలువాకప్పి,పూలబోకే అందజేసి,ఆత్మీయ సత్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించి, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్లను ఘనంగా సత్కరించిన వారిలో మహిళా నాయకులు చింతల జయషీలా, వాణి, ఆమని,కావ్య,మంజుల,శోభ,శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణరెడ్డి,ఉపాధ్యక్షులు చింతల మురళి,ప్రధాన కార్యదర్శి జి.ఎస్. విల్సన్,ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డిలు పాల్గొని మాజీ కౌన్సిలర్లకు ఘన సత్కారం చేశారు. అనంతరం శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కాలనీ సంక్షేమానికి మాజీ కౌన్సిలర్లు అయిన అనంతరెడ్డి,సబితా ఆంజనేయులు గౌడ్ గారులు చేసిన సేవలను తమ కాలనీవాసులు ఏమాత్రం మర్చిపోరని,వారు తమ కాలనీ అభివృద్ధికి అందించిన సేవలు కాలనీవాసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. మాజీ కౌన్సిలర్లు తమ ఐదేళ్ళ పదవి కాలంలో శిల్పానగర్ కాలనీ అభివృద్ధికి అందించిన సేవలవల్ల నేడు తమ కాలనీ పరిసరాల రూపురేఖలు ఎంతో మారిపోయావన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు మాట్లాడుతూ తమమీద ఎంతో నమ్మకంతో తమను వార్డు నెం.6,7లకు కౌన్సిలర్లుగా ఏన్నుకున్నందుకు,తమ తరపున వార్డు ప్రజలకు, కాలనీవాసులందరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తమకు ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే తాము ఏన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీచేశామని,అందుకు వార్డు ప్రజలు,కాలనీవాసులుకూడ తమకు సంపూర్ణ మద్ధతును ప్రకటించడంవల్లనే, తాము వార్డు కౌన్సిలర్లుగా ఏన్నికయ్యామని, వార్డు ప్రజలు తమమీద ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం తాము వమ్ము చేయకుండా తమ ఐదేళ్ళ పదవి కాలంలో తమవంతు బాధ్యతగా అన్ని విధాలుగా వార్డు నెం.6,వార్డు నెం.7 పరిధిలోని కాలనీలు,బస్తీల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శిల్పానగర్ కాలనీవాసులు తమపట్ల ఎంతో ప్రేమాభిమానాలు చూపి, తమ పదవి విరమణ కార్యక్రమాన్ని ఎంతో ఆత్మీయంగా నిర్వహించి,తమను ఎంతో ఘనంగా సత్కరించినందుకు ప్రత్యేకంగా శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు తెలిపారు.

# మధుసూదన్ నగర్ కాలనీతో విడదీయరాని అనుబంధం ఉంది : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మధుసూదన్ నగర్ కాలనీ వాసులతో తనకు విడదీయ రాని అనుబంధం ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో కలిసి మధు సూదన్ నగర్ కమ్యూనిటీ హాల్ లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారిని, కాలనీవాసులు,పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ...ఈ కాలనీవాసులతో తనకు సుమారు 25 ఏళ్ళ అనుబంధం ఉందని తెలిపారు. కాలనీలో ప్రతి సమస్య తనకు తెలుసునని అన్నారు. మధుసూదన్ నగర్ కాలనీ సమగ్రా భివృద్ధికి తన వంతు కృషి, సహకారం ఎల్ల వేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత తాను మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు జవాబుదారిగా పని చేస్తునని తెలిపారు. ప్రజల సమస్యల పరి ష్కారానికై చొరవ చూపిస్తూ, అన్ని కాలనీల ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి సమస్యను ప్రభుత్వ అధికారులు, అవసరమైతే రాజకీయాలక తీతంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు. అదే విధంగా మధుసూదన్ నగర్ కాలనీ వాసుల వినతి మేరకు ఇక్కడ నూతనంగా నిర్మించిన వార్డు కార్యాలయాన్ని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు అప్పగించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని ఆయన హామీని చ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే, వెంటనే మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు తో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కాలనీ వాసులు సుబ్బారావు, చంద్ర శేఖర్, సుదర్శన్, రఘు యాదవ్, బాలకృష్ణ, మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణను అడ్డుకోకపోతే మాలలకు ఇక భవిషత్తు లేదు

## అల్ ఇండియా ఎస్సి, ఎస్టీ, అడ్వకేట్స్ ఫోరమ్



హైదరాబాద్ /మెజర్ న్యూస్ : ఎస్సి వర్గీకరణ అడ్డుకోకపోతే మాలాల జీవితాలు, భవిషత్తు లేదని, సుప్రీం కోర్ట్ న్యాయవాది, ఆల్ ఇండియా ఎస్స, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్, జాతీయ చైర్మన్, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ హెచ్చరించారు. ఆదివారం సూర్య లోక్ కాంప్లెక్స్ లో జరిగిన మాల న్యాయవాదు ల సమ్మేళనం లొ ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ వారసు లైన మాల జాతిని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు దక్కనీ కుండా రాజ్యాంగ హక్కులను కాలారాస్తు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ పూనుకోవడం ద్రోహం అన్నారు. మాలల మద్దతు తో గద్దెనెక్కి న రేవంత్ ప్రభుత్వం, వర్గీకరణ కు అనుమాతి చ్చి మాలలకు ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలాల జనాభా ను తక్కువగా చూపి, మాదిగల శాతాన్ని అధికంగా చూపి వారికే 9శాతం రిజర్వేషన్లు కేటాయించడం రాజ్యాంగ, సామాజిక సూత్రలకు విరుద్ధం అన్నారు. ఎస్సి జాబితాలోని 59 కులాలలో, 57కులాలకు రిజర్వేషన్ ల కేటాయింపులు జగకపోవడం ప్రభుత్వ మోస పూరిత విధానాలకు నిదర్శనం అని ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వర్గీకరణ నిర్ణయం ద్వారా మొత్తం దళిత జాతీకి తీవ్ర స్థాయిలో నష్టం జరుగు తుందని వడ్లమూరి ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం వర్గీకరణ ను రద్దు చేయాలనీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14న జరుప తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను ప్రజలు జయప్రదం చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మాలలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వడ్లమూరి పిలుపు ఇచ్చారు. వర్గీకరణ ను అడ్డుకోకపోతే మల జాతికి భానిసత్వం తప్పదన్నారు. కార్యక్రమం లొ అల్ ఇండియా ఎస్సి,ఎస్టీ, అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర,కార్యనిర్వాహక అధ్యక్షులు. మద్దెల రాయప్ప, మాలమహానాడు, తెలంగాణ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, నక్కా దేవేందర్ రావు, నాయవాదులు, గోలి నరేష్, సంకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించింది



కొంపల్లి మేజర్ న్యూస్ : ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్భంగా గండిమైసమ్మ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర%శీ%లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, రాజస్థాన్, హర్యానా ఈ రోజు ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రంలో మోడీ పాలనకు పట్టం కడుతున్నారు అంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, దేశ భద్రత అని తెలిపారు. అలాగే మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్భంగా ముందుగా నరేంద్ర మోడీచిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్, పిట్ల లక్ష్మణ్, మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వీనర్ ఆకుల విజయ్, ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రసాద్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాచారం, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం నరేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్.ఆర్.మోహన్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, మహంకాళీ టెంపుల్ చైర్మెన్ జి.కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనకంటి రాజు, జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్, మహంకాళీ టెంపుల్ ధర్మకర్త పూర్ణిమ, బండారు రఘు, గద్ద క్రాంతి కిషోర్, ఎస్సీ సెల్ జనరల్‌సెక్రెటరీ చిలుక నరేష్ , ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల సుజాత ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, ఎన్ఎస్‌యుఐ రాకేష్ , ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీను, కుమార్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో ఆదర్శవంతమైన రాజధానిగా ఢిల్లీ : డాక్టర్ ఎన్. వంశి రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టలేరని ఢిల్లీ ప్రజలు బుద్ధి చెప్పారని వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. వివేకానంద నగర్ కాలనీలో వివేకానంద విగ్రహం వద్ద వంశి రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు కాషాయానికి జై కొట్టారని మోడీ నామస్మరణ చేశారన్నారు. కేజ్రివాల్ అవినీతి, అక్రమాలను పరాకాష్ట ఆయన పరాజయానికి నిదర్శనమన్నారు. అదేవిధంగా ఆరు గ్యారంటీలంటూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు జనరంజకమైన బడ్జెట్ ను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, నర్సింగ్ రావు, గోపాల్ రావు, శ్రీహరి యాదవ్, లలిత రెడ్డి, తిమ్మయ్య, రవీందర్, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవం : అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్

కొండాపూర్ మేజర్ న్యూస్ కొండాపూర్: ప్రతి సంవత్సరము ఫిబ్రవరి రెండవ శని,ఆదివారము మండల పరిధిలోని గంగారం గ్రామ శివారులో గల ఎత్తైన గుట్ట పైన గత 48 సంవత్సరాలుగా సిలువగుట్ట జాతర మహోత్సవ కార్యక్రమం దక్షిణ ఇండియా సంఘం- మెదక్ అధ్యక్ష మండల " ది రైట్.రేవ.పొ.డా,కే.రూబెన్ మార్క్. బిషప్ తండ్రి ఇన్చార్జి గారిచే గంగారం, టేకులపల్లి, మాందాపూర్, హరిదాస్పూర్, సైదాపూర్, అనంతసాగర్,సి. కోనాపూర్,రేజింతల్ సంఘాల ఆధ్వర్యంలో సిలువగుట్ట జాతర మహోత్సవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అనంతరం గురువులు మాట్లాడుతూ.. 1977 వ సంవత్సరము 25 నవంబర్ మాసంలో "రెవ. సత్య నందం గురువులు" గంగారం నుంచి టేకులపల్లికి ఆరాధన చేయుటకు కాలినడకనా వెళుతుండగా.. గుట్ట ప్రాంతంలో అలసిపోయి కొంత విశ్రాంతి కొరకు దట్టమైన ముళ్ల పొదలతో కలిగి ఉన్న గుట్ట పైకి ఎక్కి ప్రార్థిస్తుండగా దైవ ప్రేరణ కలిగినా సందర్భంలోచుట్టుపక్కల గల ఏడు సంఘాలతో, అధ్యక్ష మండల గురువు తెలిపి జాతర మహోత్సవ కార్యక్రమాన్ని మొదలుపెట్టారని తెలిపారు. సిలువగుట్ట జాతరను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉ ండాలని,నవంబర్ మాసంలో జరిగే జాతరను ఫిబ్రవరి రెండవ శని,ఆదివారములోకి మార్చారు. సిలువ గుట్ట పక్కన ఉన్నటువంటి ఏడు గుట్టలలో కంటే ఎత్తైన పెద్దగుట్ట,ఆ గుట్ట పైన నేటివరకు అపాయము జరగలేదు. ఆదివారం రాత్రి అంతయు అక్కడే కుటుంబంతో కలిసి ఉండి ఉదయము జాతర ముగించుకొని ఇంటికి వెళ్లారు.దప్రతి సంవత్సరంలాగా



ప్రజా ప్రతినిధులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరై.. ఏడు సంఘాల జాతర నిర్వహించడం పెద్ద ఎత్తున ప్రజలు రాత్రంతాయు ఉండి ఆరాధన చేయడంనాకు ఎంతో ఆనందాన్ని,ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. అందరికీ పుట్ట జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు తప్పక నెరవేరుస్తుందని, ప్రజలు అడిగినటువంటి హామీలు తప్పక నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న 2003 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు



కొండాపూర్ మేజర్ న్యూస్ : పేగు బంధం కాదు రక్త బంధం అసలే కాదు ఎవరు ముడి వేయకుండా ముడిపడిన బంధం ఇది 2002 2003 పూర్వ విద్యార్థుల స్నేహబంధం అని పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం కొండాపూర్ మండలం లోని అనంతసాగర్ లోని సత్య వివాహ వేదిక లో 22వసంతాల 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కొండాపూర్ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాలలో విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత అనంత సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలాలో 2002=2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే చోట కలవడం ఆనందంగా ఉందన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు ఉద్యోగాల్లో వ్యాపారంగంలో మంచిగా స్థిరపడడాన్ని తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని తమ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయ ప్రేమతో పలకరించుకున్నారు మధుర జ్ఞాపకాలతో మైమరిచారు .తమ స్కూల్ డేస్ జ్ఞాపకాలతో చిన్నపిల్లల్లా మారి పాటలకు గెంతులేసి ఆనందం లో మునిగి తేలారు. తమకు చదువులు చెప్పిన గురువులకు శాలువాలతో పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం,రవి, మానయ్య, ఆనందం, కృష్ణయ్య, వినోద్, చంద్రయ్య,బక్కయ్య, అశోక్, ఆగమయ్యా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

# సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

మద్దూర్/దూళిమిట్ట,మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించడంతోపాటు ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో ఆమోదించడం కాంగ్రెస్ కే సాధ్యమైందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విడుతలవారీగా అమలు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది అన్నారు. 1931లో జరిగిన కులగనన తర్వాత మళ్లీ రేవంత్ రెడ్డి సర్కార్ కులగనన చేయడం గొప్ప విషయం అన్నారు. బీసీ నాయకులకు స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఫామ్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్తామని బీసీ కులగలను స్వాగతిస్తున్నామన్నారు. బిసి కులగలను అమలు చేయడంతో పాటు దాన్ని చట్టబద్ధం చేయాలని అప్పుడే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ తరపున విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాల కాలం పాటు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే నేటి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశమని అన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు యూత్ కాంగ్రెస్



జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాహుల్ గాంధీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణ హాజరై యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఏవైసీ ప్రెసిడెంట్ కర్క సంతోష్, యూత్ కాంగ్రెస్ ఏవైసీ జిల్లా కార్యదర్శి దూల్మిట్ట చేర్యాల మద్దూరు జనగామ మండలాల అధ్యక్షుడు ధరావత్ సుమన్ నాయక్ భూమని బాలరాజు బి.ఆర్ మహేష్ మారబోయిన ప్రకాష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, పుల్లూరి రాజు, యూత్ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు వేతనాలు అడుగుతే బెదిరింపులకు దిగుతారా


సంగారెడ్డి మేజర్ న్యూస్...మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు అడుగుతే మున్సిపల్ అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని కార్మికులను బెదిరిస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు ఈరోజు మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం స్థానిక ఐబిలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూలి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులు నెల నెలా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న మాకు వేతనాలు ఇవ్వాలని అడిగిన పాపానికి మున్సిపల్ అధికారులు కార్మికులపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం పట్టించుకోవాల్సిన పరిస్థితి రావడం లేదా అని అన్నారు అందుకే కార్మికులకు వేతనాలు రానిపక్షంలో సమ్మెలోకి దిగుతామని ఆయన మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు .

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2025

## అలరించిన సాంకేతిక సాంస్కృతికోత్సవాలు విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

పటాన్ చెరు మేజర్ న్యూస్....హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎం - డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొనడమే గాక, బోలెడంత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకున్నారు.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్.రూపేష్, ఆత్మీయ అతిథిగా






పాల్గొన్న సైనెక్స్ గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ప్రమాణ-2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు కార్యశాలలు, ఆటో ఎక్స్ పో. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ తో పాటు వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, నృత్యాలు, పాటల పోటీలను నిర్వహించారు. ఇవన్నీ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపకరించాయనడంలో సందేహం లేదు. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో నికితా గాంధీ, మంగ్లీ తమ హుషారు పాటలతో ప్రేక్షకులను మంత్రమగ్ధులను చేశారు.ఇక





చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం- డీజే నైట్ ప్రదర్శనతో ప్రమాణ-2025 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి గమనాన్ని కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో జంట నగరాలలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు ఈ వేడుకలను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.